


ఒక వ్యక్తి ఏలాగు రక్షించబడతాడు? ప్రశ్న వినగానే నీ హృదయాములో "సమ్మకము" తప్పనిసరిగా ప్రారంభమై ఉంటుంది. లోక పాపములను తీసివేసే దేవుని గొర్రె పిల్లయైన యేసుక్రీస్తుతో జీవించి, ఆయన మూలముగా అధ్యయనం చేసిన అపొస్తలుల ద్వారా ఖచ్చితమైన బైబిల్ రక్షణ పథకము ఏర్పాటు చేయబడినది, ఇవ్వబడినది. (యోహాను 1:29) ఆ రక్షణా పథకం.

**మొదటిది**:- యేసుక్రీస్తు త్యాగపరమైన బలియాగము ద్వారా తప్పిపోయిన మానవులంతా తిరిగి జన్మించుటకు దేవుని ప్రేమ, దయయేనని గుర్తించుట. దేవుడు లోకమును ఎంతో ప్రేమించును. కాగా ఆయన తన అద్వితీయ కుమారుని ద్వారా పుట్టిన వాని యందు విశ్వాసముంచు ప్రతివాడునూ నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను (యోహాను 3:16). మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షించబడియున్నారు. ఇది మీ వలన కలిగినది కాదు. దేవుని వరమే. అది క్రియలవలన కలిగినది కాదు గనుక ఎవడునూ అతిశయ పడవీలులేదు (ఎఫెసీయులకు 2:8,9). దేవుని సంబంధమైన మూలముగానే నీకు దేవునియొక్క ప్రేమను గూర్చిన వర్తమానము నీవు వినుటకు, ఈ కర పత్రిక నీయొద్దకు వచ్చుటకు కారణము దేవుని కృపయే ! "....కాగా వినుట వల్ల విశ్వాసము కలుగును. వినుట క్రీస్తును గూర్చిన మాట వల్ల కలుగును" (రోమా 10:17).

**రెండవది**:- పరిశుద్ధాత్మ నిన్ను పాపివని ఒప్పించుట ద్వారా ఒప్పుకొన్నానని నమ్ముము. ఈ క్రింది వాటిని పరిశుద్ధాత్మ నిన్ను ఒప్పిస్తేనే గాని నమ్మలేవు, ఒప్పు కోలేవు.

**నమ్ముము:**

(ఎ) నీవు పాపివని, "ఏ భేదమును లేదు, అందరూపాపము చేసి దేవుడను గ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు (రోమా 3:23).

(బి) దేవుని యొక్క పథకము నుండి నీవు తప్పిపోయావని, "ఏలాయనగా పాపము వలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము యేసుక్రీస్తునందు నిత్యజీవము" (రోమా 6:23).

(సి) యేసుక్రీస్తు పాపము లేనట్టి దేవుని ఏకైక కుమారుడని, "ఆయన యందు విశ్వాసముంచువానికి తీర్పు తీర్చబడదు. విశ్వసించువాడు దేవుని అద్వితీయ కుమారుని నామమందు విశ్వాసముంచలేదు. గనుక వానికింతకు మునుపే తీర్పు తీర్చబడెను "(యోహాను 3:18).

(డి) యేసుక్రీస్తు దేవుని యొక్క గొర్రె పిల్ల అని,"లోకపాపములను తీసివేయు దేవుని గొర్రెపిల్ల అనే"( యోహాను 1:29,36). ఆయన మన పాపములను సంపూర్ణమైన బలిగా యున్నారు.

(ఇ) ఆయన ప్రపంచంలోని అందరినీ ప్రేమించారని, ప్రతి వానిని, నిన్ను పాపముల నుండి రక్షించుటకు చనిపోయెను. "లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకే గాని, లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు" (యోహాను 3:17)

(ఎఫ్) రక్షణ పొందుటకు నీవు ఏమీ చెల్లించనవసరము లేదు, నీవు ఏమీ చేయాల్సిన పనిలేదు. ఆయన కృప వలన అంతా చెల్లించివేసుగించారు. "పితృపారం పర్యమైన మీ వ్యర్థ ప్రవర్తనను విడిచిపెట్టునట్లుగా వెండి, బంగారు వంటి క్షయ వస్తువుల చేత మీరు విమోచింపబడలేదుగానీ, అమూల్యమైన రక్తము చేత అనగా నిర్దోషమును, నిష్కలంకమునగు గొర్రెపిల్ల వంటి క్రీస్తు రక్తము చేత విమోచింపబడితిరని మీరెరుగుదురు గదా!" (1పేతురు 1:18,19). రక్షించబడుటకు దేవుని ఆత్మ నిన్ను ఒప్పించినపుడు నీవు విశ్వాస ముంచవలసినదే తప్ప ఏమీ చేయాల్సిన పనిలేదు.

పేతురు ఉపన్యాసము ద్వారా విశ్వసించిన మొట్ట మొదటిది ప్రజలు వారి పాపములు నిమిత్తం, రక్షణ నిమిత్తం ...... హృదయములలో గుచ్చబడినవారై సహోదరులారా మేమేము చేయాలి? అని శిష్యులను అడిగితిరి (అ.కా 2:37). ఈ రోజున నీకు సమాధానం ఆ రోజున వారికి చెప్పినదై యున్నది.

**మూడవది**:- పశ్చాత్తాప పడుము......(అ.కా 2:38).

(ఎ) దేవుడు నీ జీవితము కొరకు ఉద్దేశించిన పథకము నుండి తొలగి, దూరమై ఉన్నట్లయితే.

(బి) నీ జీవితము అంతటి మీద ఆయన ప్రభువుగా ఉండుటకు ఆయనవైపు తిరిగి ఆయనను సేవించుటకు.

**నాల్గవది**:- "......మరియు ప్రతివారూ బాప్తిస్మము పొందాలి....ఏలాగా? ఏ అధికారము లేక శక్తి వల్ల?....."యేసుక్రీస్తు నామములో " (అ.కా 2:38). ఎందు నిమిత్తం? ......పాపక్షమాపణ నిమిత్తం?......యేసు పునరుద్ధానముపలే క్రొత్త సృష్టిగా జీవించునట్లు నీటి సమాధితో పాత జీవితంతో యేసుతో పాటు సమాధిచేయుబడునట్లుగా జీవించుటయే బాప్తిస్మమైయున్నది. "క్రీస్తు యేసులోనికి బాప్తిస్మం పొందిన మీరందరూ ఆయన మరణములోనికి బాప్తిస్మం పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలోనుండి ఏలాగు లేపబడెనో, అలాగే మనమునూ నూతన జీవితము పొందిన వారమై నడుచు కొనునట్లు, మనము బాప్తిస్మము వలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడా పాతిపెట్టబడితిమి " (రోమా 6:3-4).

**ఐదవది**:- పరిశుద్ధాత్మ అను వరమును పొందుము. ఎవరైననూ నిన్ను అవివేకముగా ఇందుమూలముగా జీవిస్తున్నావని అంటే దానినిబట్టి దేవునిని సిగ్గుపరచకు. నీవు నిజంగా విశ్వసించి, పశ్చాత్తాపపడి, పరిశుద్ధాత్మ ద్వారా పాపముల విషయమై ఒప్పించబడి యేసుక్రీస్తు నామములో బాప్తిస్మం పొంది, నీ జీవిత ఆశలన్నిటి విషయములో చనిపోయి, ఏ మాత్రమును వెనుదిరగక దేవుని రాజ్యము నిమిత్తం జన్మించినట్లయితే దేవుడు నిన్ను తన ఆత్మతో నింపును. ఈ వాగ్దానము మీకు, మీ పిల్లలకునూ, దూరస్థులందరికిని , అనగా ప్రభువైన మన దేవుడా తన యొద్దకు పిలిచిన వారందరికిని చెందునని వారితో చెప్పెను "(అ.కా 2:39). క్రొత్తగా జన్మించిన శిశువు ఊపిరిపీల్చునట్లు, పాలు త్రాగునట్లుగా నీవు క్రొత్త భాషలతో మాట్లాడుదువు. (చూడుము అ.కా 10:44-46, 11:15-17, 19:6). ఇది నీ జీవితములో జరిగినట్లైతే ఏ ప్రశ్నలేయకనే వారుగు ఇది తెల్పుకొంటారు.

-- S.M.S.


For Prayer or further counselling, contact :

UP WAY PUBLICATIONS

Order No.
DC - 623 TG

or see POC for North-India at website @
http://www.v-p-m.de/traktate/telegu.htm